క్లుప్తంగా

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా బీకునాయక్



తొర్రూరు రూరల్: తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండలంలోని కొమ్మనపెల్లి తండాకు చెందిన పాద్య బీకునాయక్ బుధవారం జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఎన్నికయ్యాడు.

జీపీ భవనాలు ప్రారంభం



పెద్దవంగర: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి అన్నారు. బుధవారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో జీపీ కార్యాలయాన్ని సర్పంచ్ చింతల భాస్కర్, ఉప సర్పంచ్ ముక్తార్ పాషాతో కలిసి జెడ్పీటీసీ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జాటోతు నెహ్రూనాయక్, యాదగిరి, ప్రవీణ్‌రావు, ఎంపీటీసీ అనురాధ, కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండలంలోని గొల్‌బొడ్కు తండా గ్రామ పంచాయతీ భవనంను బుధవారం సర్పంచ్ బాదావత్ సరోజకిషన్‌నాయక్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ ప్రారంభించాడు. గ్రామ పంచాయతీ భవనం కోసం స్థలం 20 గుంటలను బాదావత్ కిషన్‌నాయక్ విరాళంగా అందజేశాడు.

ఆడపిల్లను చదివిద్దాం..

మహబూబాబాద్ అర్బన్: సమాజంలోని ఆడపిల్లను చదివిద్దాం.. ఆడపల్లలను రక్షిద్దామని జిల్లా మహిళా సాధికారత ప్రత్యేక అధికారి నలమాస అరుణ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవారం జిల్లా మహిళ సాధికారత ఆధ్వర్యంలో 'బేటీ బచావో బేటీ పడావో'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల అక్రమ రవాణా గుర్తించి హెల్ప్‌లైన్ 1098, 181, 100, 1930 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. అనంతరం బాలికల హక్కుల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాకలక్ష్మి, మహిళ సాధికారత సిబ్బంది సంధ్యారాణి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

భూమిని అప్పగించాలి

గార్ల: ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టా ఇచ్చిన తమ భూమిని అప్పగించాలని కోరుతూ బుధవారం జాయింట్ కలెక్టర్‌కు బాధిత రైతులు తేజావత్ హసలి, తేజావత్ బాబూరావు వినతిపత్రం అందజేశారు. బుధవారం వారు మాట్లాడుతూ.. మండలంలోని బాలాజీతండాకు చెందిన తేజావత్ హసలి, తేజావత్ బాబూరావులు సర్వేనంబర్ 75లో గల 4.20ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారు. కొన్ని నెలల క్రితం అదే గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధబోయిన సమ్మయ్య తన అనుచరులతో వచ్చి ఇది మా భూమి అంటూ ఆధారాలు ఉన్నాయని, మిరప తోటను ధ్వంసం చేశారు. దీంతో సమ్మయ్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇరువర్గాల రైతులను ఎస్సై పిలిపించి తహసీల్దార్ కార్యాలయంలో తేల్చుకోవాలని పంపించారు. ఇట్టి భూ వివాదం విషయంపై తహసీల్దార్ కె.స్వాతిబిందును వివరణ కోరగా సర్వే నంబర్ 75లో గల ఇట్టి భూమిని సర్వే చేయించి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తానని తెలిపారు.

వాడుకున్న డబ్బులు జమ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం వెంకట్యతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి వాడుకున్న ఇంటి పన్ను రూ.27,600 ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్లు సర్పంచ్ గుగులోతు సూరనాయక్ బుధవారం తెలిపాడు. వెంకట్యతండా గ్రామ కార్యదర్శి ఇంటి పన్ను డబ్బులు స్వాహా చేసిందని సర్పంచ్ సూరనాయక్ ఆరోపించాడు. తన సొంత ప్రయోజనాలకు వాడుకున్న కార్యదర్శిపై తక్షణమే చర్య తీసుకోవాలని సర్పంచ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. అదేవిధంగా కార్యదర్శికి వత్తాసు పలికిన అధికారులపై కూడా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

చైర్మన్‌గా అవకాశం కల్పించాలి

మహబూబాబాద్ రూరల్: టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిప్పర్తి శ్రీధర్ బుధవారం గాంధీ భవన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు ఏదైనా కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

మహబూబాబాద్: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంను అధికారులు విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఈనెల 12న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏఎన్‌ఎంలకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఆశకార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నరాణి, మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్, డీఎంసీ విజయ, కౌన్సిలర్లు రాజు, శ్రీదేవి పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు అభినందనీయం

- ముగిసిన పదవి కాలం, సన్మానించిన అధికారులు, నాయకులు, గ్రామస్తులు

గార్ల: ఐదేళ్లుగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించిన సర్పంచ్‌ల సేవలు అభినందనీయం అని జెడ్పీ సీఈఓ రమాదేవి అన్నారు. బుధవారం గార్ల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్‌ల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సర్పంచ్‌లకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రజిని, ఏఈ కిషోర్, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, పాల్గొన్నారు.

దోర్నకల్: ఐదేళ్ల పదవీకాలం ముగిసిన సర్పంచులను, ఉపసర్పంచ్‌లను, వార్డు సభ్యులను బుధవారం గ్రామాల్లో ఘనంగా సన్మానించారు.

గూడూరు: సర్పంచ్‌ల పదవి కాలం పూర్తవుతున్న సందర్భంగా మండల సభ ముగింపు తరువాత మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ మండలంలోని 39 జీపీ సర్పంచ్‌లకు శాలువాలు కప్పి ఆత్మీయ వీడ్కోలు పలికి, ఘనంగా సన్మానించారు.

బయ్యారం: మండలంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు సర్పంచ్‌లకు శాలువాలు కప్పి మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్, తహసీల్దార్ ఇమ్మానుయల్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని దాట్ల, గున్నెపల్లి, బీరిశెట్టిగూడెం నిదానపురం గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు.

తొర్రూరు రూరల్: మండలంలోని అరిపిరాల గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. క్యార్యక్రమంలో సర్పంచ్ రావుల మమతరెడ్డి, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, కార్యదర్శి దేవయ్య, ఉప సర్పంచ్ చెంచర్ల రాజు, పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: గిరిపురం సర్పంచ్ పెద్దబోయిన జనార్దన్‌ను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి సన్మానించాడు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ, మాజీ ఉపసర్పంచ్ సత్యం, షేక్ యాకూబ్, పటాన్ యాకూబ్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలోని పగిడిపల్లి సర్పంచ్ శిరీష, ఉప సర్పంచ్ వీరయ్య, వార్డు సభ్యులను అంగన్‌వాడీ టీచర్స్, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

పెద్దవంగర: మండలంలోని గంట్లకుంట గ్రామంలోని జెడ్పీటీసీ జ్యోతిర్మయి, నాయకులు నెహ్రూనాయక్, ప్రవీణ్‌రావు, యాదగిరిరావులు సర్పంచ్ చింతల భాస్కర్, ఉప సర్పంచ్ ముక్తార్‌పాషా, వార్డు సభ్యును సన్మానించారు.



గార్ల: సర్పంచ్‌ల సన్మానంలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ రమాదేవి



గూడూరు: బొద్దుగొండ సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్



బయ్యారం: సన్మానంలో సర్పంచ్‌తో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



దోర్నకల్: వెన్నారంలో..



తొర్రూరు రూరల్: అరిపిరాలలో..



దంతాలపల్లి: దాట్ల గ్రామంలో..



మరిపెడ రూరల్: గిరిపురంలో..



పెద్దవంగర: గంట్లకుంటలో..



చిన్నగూడూరు: పగిడిపల్లిలో..

'చేసిన పనులకు బిల్లులు రాలేదు'

పెద్దవంగర: చేసిన పనులకు బిల్లులు రాలేదని పలువురు సర్పంచ్‌లు ఆవేదం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రగతి నివేదికలు చదివారు. అనంతరం చేపట్టే కార్యక్రమాల గురించి చర్చించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డబ్బులు రాలేదని సభ దృష్టికి తెచ్చారు. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి అయినప్పటికీ అధైర్య పడొద్దని బిల్లులు అందేలా చొరవ తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, ఎంపీటీసీలు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ చేయాలి

కురవి: రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు కట్టిన గొల్ల కురుమలందరికీ వెంటనే గొర్రెలను పంపిణీ చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశాడు. బుధవారం సీరోలు మండల కేంద్రంలో గజ్జి మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గజ్జి మల్లేష్, కార్యదర్శిగా సోమనబోయిన మల్సూర్, గౌరవ సలహాదారులుగా జటంగి హైమావతి, దొంగలి నర్సయ్య, ఉపాధ్యక్షులుగా జాలి కొమురయ్య, బాలిని శ్రీనివాస్, సోమనబోయిన వెంకన్న, సహాయ కార్యదర్శులుగా బడుగుల ఉపేందర్, నెర్సు శ్రీశైలం, హనుమంతరావు, సభ్యులుగా నాగరాజు, లింగయ్య, వెంకటేశ్వర్లు, రామయ్య, యాకయ్య, రమేష్‌లను ఎన్నుకున్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

కేసముద్రం: రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. బుధవారం కేసముద్రం విలేజిలో నాబార్డు నిధులు రూ.44లక్షలతో నిర్మించిన నూతన పీఏసీఎస్ భవనం, గోదాంలను, కల్వల గ్రామంలో అంగన్‌వాడీ భవనాన్ని, శ్మశానవాటికను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాల్వల గ్రామంలో సర్పంచ్‌ల వీడ్కోలు సన్మాన సభలో ఎమ్మెల్యే భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేటి రవీందర్‌రావు, కేసముద్రం సొసైటీ చైర్మన్ దీకొండ వెంకన్న, వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం శ్యామ్, డీసీఓ కుర్షిద్, డీసీసీబీ నోడల్ ఆఫీసర్ రజిత, ఎంపీడీఓ రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని బోడగుట్ట తండా గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ అజ్మీరా సత్తెమ్మ, ఉప సర్పంచ్ బానోత్ సుందర్, వార్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, అజ్మీరా కిషన్, రవీంద్రాచారి, అజ్మీరా సురేష్, సుదర్శనాచారి పాల్గొన్నారు.

మహిళా ప్రజాప్రతినిధులు గుర్తింపు పొందాలి



కేసముద్రం: కల్వల గ్రామంలో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గూడూరు: ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు ప్రజలు, అధికారుల్లో గుర్తింపు తెచ్చుకోవాలి కాని వంటింటికి పరిమితం కాకూడదని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ బానోతు సుజాత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంలో ఎమ్మెల్యే ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గూడూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ఆస్పత్రి సూపరింటిండెంట్ వీరన్నతో పాటు వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉండడం చూసి సంతృప్తి చెందారు. అనంతరం జరిగిన సభ్యసమావేశానికి మొదటి సారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీఓ రోజారాణి, జెడ్పీ కోఆప్షన్ ఎండి. ఖాసీం పాల్గొన్నారు.

బాధిత రైతులను ఆదుకోవాలి

నెహ్రూసెంటర్: గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద భూములు కోల్పోతున్న బాధిత రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. హైవే కింద 243 హెక్టర్ల భూములు సేకరించడం ద్వారా భూమినే నమ్ముకున్న సుమారు 2వేల మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే బాధిత రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించాడు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, పూనెం ప్రభాకర్, ముల్కురు జగ్గన్న, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, తదితరులు పాల్గొన్నారు.


పీడిత ప్రజల గుండెచప్పుడు గద్దర్

నెహ్రూసెంటర్/నెల్లికుదురు/తొర్రూరు: ప్రజాయుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. నవ సమాజం కోసం తన ఆట పాటలతో లక్షలాది మందిని కళాకారులుగా తయారు చేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్‌నాయక్, నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, గుగులోత్ హరినాయక్, దుడ్డెల రామ్మూర్తి, బెజ్జం ఐలేష్, తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, పెదగాని సోమయ్య, ఇట్టె శ్యాం సుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని జెడ్పీ చైర్‌పర్సన్ బిందు అన్నారు. బయ్యారంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ గణేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనలో అధికారులు ముందుండాలన్నారు. విద్యుత్‌శాఖ అంశంపై చర్చ జరుగుతున్న క్రమంలో వైస్ ఎంపీపీ గణేష్, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డిల మధ్య లక్ష్మీనర్సింహాపురంలో ఏర్పాటు చేయబోయే సబ్‌స్టేషన్‌పై వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇరువురి మధ్య వివాదం పెద్దది కాగా అధికారులు జోక్యం చేసుకొని సముదాయించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఇమ్మానుయల్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



దంతాలపల్లి: స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



కురవి: జెడ్పీ హైస్కూల్‌లో..



తొర్రూరు రూరల్: కంఠాయపాలెంలో..



మహబూబాబాద్ అర్బన్: కంకరబోర్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.
- దంతాలపల్లి/మహబూబాబాద్ అర్బన్/ తొర్రూరు రూరల్ /కురవి

సంక్షిప్త సమాచారం

ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ ఆర్టీసీ డ్రైవర్లు ప్రభాకర్, సుందర్ పదవి విరమణ కార్యక్రమాన్ని డిపో ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు వెంకన్న, పాపిరెడ్డి, జగన్, లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పుల తండాకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుడు జర్పుల రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు.

టెండర్ల ఖరారు

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో బుధవారం వివిధ పనులకు సంబంధించిన టెండర్లు ఖరారు అయ్యాయి. ఆలయ ఈఓ సత్యనారాయణ, దేవాదాయ ధర్మదాయ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత సమక్షంలో వేలంపాట నిర్వహించారు.

హామీలు అమలు చేయాలి

దంతాలపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. నిరుద్యోగ భృతి కల్పించాలని, గురుకుల ఫలితాలు విడుదల చేయాలని, రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని కోరాడు.

హుండీ లెక్కింపు

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయంను బుధవారం ఆలయ అధికారులు లెక్కించారు. మూడు రోజులుగా రూ.1,11,487 వచ్చినట్లు అలయ పరిశీలకురాలు నందనం కవిత తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

తొర్రూరు: ఆయా రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ అన్నారు. ఈనెల 16న దేశ వ్యాప్తంగా చేపట్టే కార్మిక సమ్మెలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో కమిషనర్ సరస్వతికి సమ్మె నోటీసు అందించారు.

సద్వినియోగం చేసుకోవాలి

కురవి: దివ్యాంగ విద్యార్థులు ఫిజియోథెరపిని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నిషాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించారు.

భూమిపూజ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఇస్లావత్ తండా (సింగారం) గ్రామానికి ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవన పనులకు సర్పంచ్ బోడ లక్ష్మణ్ బుధవారం భూమి పూజ చేశాడు. కార్యక్రమంలో శ్రీను, మంగమ్మ, సురేష్, భాస్కర్ నాయక్, పాల్గొన్నారు.

ఆరోపణలు సరికాదు

తొర్రూరు: జాతీయ పతాక కమిటీ ప్రతినిధులపై కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సరికాదని కమిటీ సభ్యులు కుర్ర శ్రీనివాస్, ధరావత్ జైసింగ్‌లు అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని సరస్వతి ఆస్పత్రిలో 100 అడుగుల జాతీయ పతాక కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఎంపీ కవితకు కృతజ్ఞతలు

చిన్నగూడూరు: మండలంలోని మన్నెగూడెం గ్రామంలో సోలార్ వీధి దీపాలకు రూ. 2లక్షల 30వేలు మంజూరు చేసినందుకు ఎంపీ మాలోత్ కవితకు బుధవారం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

డోర్నకల్: మండలంలోని బొడ్రాయితండా ప్రభుత్వ పాఠశాల నుంచి బలపాల జెడ్పీహెచ్ఎస్‌కు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు వెంపటి సీతారాములును సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇందిరారాణి, ఉపాధ్యాయులు వెంకటప్పయ్య, సత్యనారాయణ, మారెడ్డి, అబ్దుల్ అజీజ్, హజారా, రమేష్, మాధవి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ నాయీబ్రాహ్మణ సంఘాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆవుదుర్తి మల్లికార్జున్, ఉపాధ్యక్షుడిగా రవి, ప్రధాన కార్యదర్శిగా మార్కాపురి రవి, సహాయ కార్యదర్శిగా రాజేష్, కోశాధికారిగా ఆవుదుర్తి బిందుకుమార్ ఎన్నికయ్యారు.

పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య గాంధీభవన్‌లో బుధవారం దరఖాస్తు చేసుకున్నాడు.

ఆలయానికి పల్లకీ బహూకరణ



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవాలయానికి ప్రముఖ వైద్యుడు బొడ్ల మధుసూదనరావు, సునీత దంపతులు బుధవారం పల్లకీని బహూకరించారు.

నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు: మండలంలోని రాజులకొత్తపల్లి బుధవారం రాత్రి పోలీసులు తనిఖీ చేస్తుండగా ఓ ఇంట్లో అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న 5 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకున్నారు.


జిల్లా అధికార ప్రతినిధిగా మధు

కొత్తగూడ: యాదవ మహాసభ జిల్లా అధికార ప్రతినిధిగా కొత్తగూడ మండలకేంద్రానికి చెందిన తోటకూరి మధు ఏకగ్రీవంగా ఎంపికయ్యాడు.

వాహనం బోల్తా

దంతాలపల్లి: మండలకేంద్రానికి సమీపంలో ఉన్న పత్తి మిల్లు దగ్గర బొలేరా వాహనం బుధవారం అదుపు తప్పి బోల్తాకొట్టింది. స్వల్పగాయాలతో వాహనం డ్రైవర్ బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రమేష్‌బాబు విచారణ చేపట్టారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



కురవి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ అన్నారు. బుధవారం సీరోలు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సీరోలు మండల యూటీఎఫ్ మహాసభ కె.శంకర్ అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయుడు బాలునాయక్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు వివేక్, కృష్ణాకర్, భాస్కర్, శ్రీనివాస్, లక్ష్మీ నర్సయ్య, మంజుల, రమ్య, శ్రీలక్ష్మీ, శాంతకుమారి, సరిత, షాహిన్‌అఫ్సర్, కల్పన, శోభ పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



తొర్రూరు: బీజేపీ నాయకత్వంలో మరోమారు కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, 'గావ్ చలో-బస్తీ చలో అభియాన్' కార్యక్రమం ప్రజలందరూ పాల్గొనేలా పార్టీ నాయకులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు అలిసేరి రవిబాబు, పైండ్ల రాజేష్, గడల శేఖర్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, సందీప్‌లు పాల్గొన్నారు.

కోదండరామ్‌కు క్షమాపణ చెప్పాలి



మహబూబాబాద్ అర్బన్: ప్రొఫెసర్ కోదండరామ్ సార్‌కు కేసీఆర్, కేటీఆర్‌లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వివేకనంద సెంటర్‌లో బుధవారం టీజేఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సుధాకర్, పరమాత్మచారి, మనోజ్, ఖాజాపాషా, గణేష్, శంకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారాన్ని అడ్డుకోవడం సరికాదు

కేసముద్రం: ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారానికి అడ్డుపడడం నీచమైన చర్య అని టీజేఎస్ మండల కన్వీనర్ బానాల నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.